కుష్టు వ్యాధి నిర్మూలనకు ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఆరోగ్య ఆశ కార్యకర్తలు నేటి నుండి ఇంటింటి సర్వే చేసి కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తారని వైద్యాధికారి డాక్టర్ సుమన్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఎం వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి నిర్మూలనకు ఇంటింటి సర్వే గురుంచి శిక్షణ నిచ్చారు సందర్భంగా మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 5 వరకు ఆరోగ్య ఆశా కార్యకర్తలు వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఎంవి రమణమ్మ హెచ్ ఈ వో జి నాగేశ్వరరావు ఫార్మసిస్ట్ రత్నాకర్ బాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరుకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.కె ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో వైద్య శాఖ బృందం మంగళవారం మల్కాపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాలను రుచి చూచి పదార్థాలు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరంగా పద్ధతి ప్రకారం అందిస్తున్నట్లు ఆమె గుర్తించి మధ్యాహ్న భోజన పథక అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌వి కోటేశ్వరి, ఎంపీహెచ్ఏ బాలసుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం వెంకటరమణ, ఆశ వాలంటీర్లు నందిని, హెప్సీబా, 104 ఆరోగ్య వాహనం డీఈవో నిరంజన్, పైలెట్ వెంకటేశ్వర్లు, మహిళా పోలీసు తేజస్విని, వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, పాఠశాల చైర్మన్ మీరావలి పాల్గొన్నారు.

అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేవరాజ్ గట్టు సచివాలయం పరిధిలో డాక్టర్ ఎం వెంకటేశ్వర్‌రావు అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేవరాజ్ గట్టు గ్రామంలో పర్యవేక్షించినారు. ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు తగు సూచనలు ఇచ్చారు. ఆశా కార్యకర్తలు అందరూ అనుమానిత కేసులను ఆరుబయట పరిశీలించరాదని ఇంటి వారి అనుమతి తీసుకొని ఇంట్లోకి వెళ్లి వారిని పరిశీలించాలని తెలిపారు. అనుమానిత కేసులు ఏమైనా ఉన్నాచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభాని, కనకదుర్గమ్మ నారాయణమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని అయ్యప్ప భక్తులకు కార్తీక మంగళవారం రోజున రాచర్లలోని రామలింగేశ్వర స్వామి సన్నిధానము నందు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కటిక యోగా నందు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ విధంగా అయ్యప్ప స్వాములకు మిగతా మాలాధారణ ధరించిన స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం మా కుటుంబం తరపున చాలా ఆనంద పడుతున్నామని తెలిపారు. ఇలాగే ప్రతి సంవత్సరం కూడా కొనసాగిస్తామని కూడా కుటుంబ సభ్యులందరూ కూడా తెలియజేశారు. అర్చకులు అయ్యప్ప స్వాములు భవాని మాలలు ఆంజనేయస్వామి మాలాధారణ ధరించిన భక్తులు అందరూ కటిక యోగా నందు కుటుంబ సభ్యులు అందరిని అన్నదాత సుఖీభవాని ఆశీర్వదించారు.

ఆకట్టుకున్న చిన్నారుల కోలాట ప్రదర్శన

విశాలాంధ్ర-అద్దంకి : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా అద్దంకి జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం దారంవారిపాలెంకు చెందిన శ్రీసీతారామ కోలాట బృందం చిన్నారులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన, ఒంగోలుకు చెందిన నళినీ ప్రియ కూచిపూడి నాట్య ప్రదర్శన, డ్యాన్స్ పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గుండ్లకమ్మ సమీపంలో రోడ్డు ప్రక్కన పూరిగుడిసెలలో నివాసం ఉంటున్న నిరుపేదలకు అద్దంకి మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు సమకూర్చిన దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు,కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి,లెవి ప్రసాద్, అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-అర్ధవీడు : మండల కేంద్రమైన అర్ధవీడు గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీకి చెందిన సిర్దల వెంకటయ్య అనే టీడీపీ కార్యకర్త మంగళవారం ఉదయం 11 గంటలకు మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈయన మృతి పట్ల టిడిపి నాయకులు షేక్ మహబూబ్ బాషా, చిన్న రంగయ్య, హాపిజుల్ల షరీఫ్, ఎండల ఆంజనేయులు, గుండా అంజి పలు టిడిపి కార్యకర్తలు అయన మృతిపట్ల సంఘీభావం తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలి

కలెక్టరు ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం, గడువు ప్రకారం జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టరు ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం హౌసింగ్ విభాగ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిసెంబరు 21 నాటికి 14,377 ఇళ్లు పూర్తి కావాలన్న ప్రభుత్వ ఆదేశం మేరకు పనులు వేగంగా జరిగేలా చూడాలని కలెక్టరు చెప్పారు. మండలాల వారీగా ఈ ఇళ్ల నిర్మాణ పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు తుది దశకు చేరిన చోట లబ్ధిదారులు త్వరగా వాటిని పూర్తి చేసేలా అధికారులు శ్రద్ధ పెట్టాలని కలెక్టరు స్పష్టం చేశారు. డి.ఆర్.డి.ఏ., హౌసింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న లాజిస్టిక్, ఆర్థిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. మేస్త్రీలు, నిర్మాణ సామగ్రి సరఫరాదారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు వేగం పుంజుకునేలా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతివారం పనులలో స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. గ్రామీణ కోటా ఇళ్ల నిర్మాణాలు కూడా వేగం పుంజుకునేలా దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి పేరయ్య, ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు, డి.ఆర్.డి.ఏ. సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అదే విధంగా మామిడిపాలెంలోని ఈ.వి.ఎం గోదాములను జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. నెలవారీ తనిఖీలలో భాగంగా గోదాము తాళాలకు వేసిన సీలు సరిగ్గా ఉందో లేదో ఆయన తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భద్రత, దానికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట కలెక్టరేట్లోని ఎన్నికల విభాగ పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది. ఉన్నారు.

కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని ముండ్లమూరు మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు. వి జ్యోతి, టీ వనజారెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎం జాస్మిన్‌లు తెలిపారు. మండల కేంద్రమైన ముండ్లమూరు మారెళ్ళ గ్రామాల్లో బుధవారం కుష్టు వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఉన్న వారిని గుర్తించి వారిలో ఉన్న భయాన్ని తొలగించి అపోహలను తొలగించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. వాలంటీర్లు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి ఉన్న వారిని గుర్తించాలి అన్నారు. మారెళ్ళలో 11 మంది అనుమానితులను గుర్తించడం జరిగింది అన్నారు. 667 ఇల్లు సర్వే చేయడం జరిగిందన్నారు. సిహెచ్ఓ నారాయణరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.కె హుస్సేన్ బి, ప్రభుదాసు, కన్యాకుమారి, ప్రభావతి, ప్రసాదు, నాగార్జున, యుగంధర్, మాధవి, దిలీప్, సురేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని కొంగలవీడు రోడ్డు సచివాలయం పరిధిలోని 13వ వార్డులో నిర్వహించిన 61వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అన్నాను భారీ గజమాలతో సత్కరించి, దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అన్నా వార్డులోని చిన్న మసీద్ రోడ్డు, సాయి విక్రమ్ కాలేజీ రోడ్డు, చిన్న పోస్టాఫీస్ రోడ్డు, సత్య నారాయణ నగర్, బండల బజారు ఏరియాలో ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి మూడేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే అన్నాకు ప్రతి గడపలో మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్.డి రామకృష్ణ, వైసిపీ ముఖ్య నేతలు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్

బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ ఫిర్యాదులపై ప్రత్యేక స్పందన కార్యక్రమమును ఎస్పీ మల్లికగర్గ్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధిత ప్రజల వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ స్పందనలో వచ్చిన అర్జీలపై అధిక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు, విచారణ పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కార ప్రణాళిక, బాధితుల పరిహారంపై ఆరా తీసి ఆయా ఫిర్యాదులను చట్టపరిధిలో నిర్ణిత గడువులో పరిష్కరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కాకుండా, ఎస్సీ, ఎస్టీ పిర్యాదుదారులకు మరింత వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశ్యంతో వారి కోసం ఈ ప్రత్యేక స్పందన నిర్వహించినట్లు, ఎస్సీ, ఎస్టీ బాధితుల నుండి వచ్చిన అర్జీలను సమగ్రంగా విచారించి పరిష్కరి స్తామని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. తన 2.72 ఎకరాల భూమిని తమ గ్రామస్థుడైన పి. శ్రీను అనే వ్యక్తి 10 సంవత్సరాల కౌలుకి తీసుకొని కౌలు గడువు ముగిసినా కూడా భూమిని తమకు తిరిగి ఇవ్వకుండా తన అధీనంలో ఉంచుకొని అడిగిన తనను చంపుతానని బెదిరిస్తున్నట్లు కావున తనకు న్యాయం చెయ్యాలసిందిగా దోర్నాల మండలం యడవల్లి గ్రామానికి చెందిన ఎస్. గంగమ్మ అనే మహిళా ఫిర్యాదు. తాను బ్రతికి ఉండగానే తనతో విడిపోయిన భార్యకు చనిపోయినట్లుగా తన డెత్ సర్టిఫికెట్ ఎలా మంజూరు చేస్తారని పంచాయత్ సెక్రటరీ కె. వీరాస్వామి రెడ్డి ని అడిగినందుకు తనను కులం పేరుతో దూషించిన దానిపై 2018లో నమోదైన కేసును పునఃపరిశీలించాలని దోర్నాల గ్రామంకు చెందిన డి. బాలు నాయక్ అనే వ్యక్తి ఎస్పీని కోరాడు.

అబ్బని సుధాకర్‌రెడ్డికి నివాళి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఈదర గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అబ్బని అంజిరెడ్డి కుమారుడు అబ్బని సుధాకర్ రెడ్డి(22) భౌతికకాయానికి దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. సుధాకర్‌రెడ్డి ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామ మైన ఈదరకు తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గ్రామానికి చేరుకొని అబ్బని అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట వైకాపా మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, గ్రామ సర్పంచి వంగల పద్మావతి, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భజన

విశాలాంధ్ర-మార్టూరు : స్థానిక లక్ష్మీబాయి సమేత పాండురంగ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 3000 మంది అయ్యప్ప, భక్తులు దుర్గమ్మ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు. 108 కలశాలతో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు సకల ఆంజనేయులు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని ప్రేమ జంట ఆత్మహత్య

విశాలాంధ్ర-అద్దంకి : చెట్టుకు ఉరేసుకుని ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం అద్దంకి పట్టణ శివారు ప్రాంతమైన కాకాని కుంట వద్ద చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు అద్దంకి పట్టణం బత్తులవారిపాలెంకు చెందిన బత్తుల పెద్దిరాజు (22) కొత్తపేట పోస్టాఫీస్ ప్రక్కన నివాసం ఉంటున్న పల్లపోలు సత్యం కుమార్తె ప్రశాంతి (20) ఇరువురూ పదవ తరగతి వరకు సహ విద్యార్థులు, ఇరువురు గత కొన్నేళ్ళుగా ప్రేమించు కుంటున్నారు. అయితే వీరి ప్రేమ వ్యవహారం గురించి గత నెలలో యువతి తరుపున వారు గత నెలలో అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. సోమవారం రాత్రి యువతీ యవకులు అద్దంకి శివారున ఉన్న కాకాని కుంట వద్దకు చేరుకొని ఇరువురు చెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అయితే ఆత్మహత్య చేసుకున్న యువకుని తల్లిదండ్రులు మాత్రం అమ్మాయి తరుపున వారు ఇరువురిని ఉరివేసి చంపారని ఆరోపిస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న యువకుడు బత్తుల పెద్దిరాజు తండ్రి బత్తుల కృష్ణారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.భవాని తెలిపారు.

జడ్పీటీసీ కార్యాలయాల ఏర్పాటుకు నిధుల మంజూరు హర్షణీయం

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బుర్రను సన్మానిస్తున్న జడ్పీటీసీ కస్తూరిరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : జిల్లాలోని జడ్పిటిసిలందరికీ పక్కా కార్యాలయాల ఏర్పాటుకు రూ.10 లక్షల చొప్పున జడ్పీ నిధులు మంజూరు చేయటం హర్షించే విషయమని, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా జడ్పిటిసి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి జడ్పీ నిధులు కేటాయించి అభివృద్ధికి చొరవ చెబుతానన్నారు. ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. తెదేపా హయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందేవని బాబు వస్తే జాబు వస్తుందని నిరుద్యోగులను తెదేపా మోసం చేసిందన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రసంగించి జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ జడ్పిటిసి, ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, వైసీపీ సీనియర్ నాయకులు రంగనాయకుల రెడ్డి,వైస్ ఎంపీపీలు గాలెబోయిన ధనుంజయ, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ సంగు సుబ్బారెడ్డి, ఏపీ మెడికల్ బోర్డు సభ్యులు పెరుగు మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రహీం, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీల నిధులనుండి జీతాలు ఇవ్వలేమని ముండ్లమూరు మండలంలోని గ్రామాల సర్పంచులు ఈవోఆర్డి పి ఓబు లేసును కలిసి అర్జీ అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ప్రభుత్వ జీవోను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈవోపీఆర్డి పి ఓబులేసు పంచాయతీ సర్పంచులతో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని. ప్రభుత్వ తీర్మానాలను పంచాయతీ సర్పంచులు ఆదేశాలను ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచులు తెలియచేసిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళతామన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో ఓ రామాంజి, వి పద్మావతి, కే నారాయణ స్వామి, ఎం శ్రీనివాసరెడ్డి, ఎన్ లీలమ్మ, జి శ్రీదేవి, సిహెచ్ వెంకటేశ్వర్లు, జే నాగేంద్రం ఉన్నారు.

17న సీపీఐ జనరల్ బాడీ సమావేశం

జయప్రదం చేయండి : డి.శ్రీనివాస్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఈ నెల 17న ఒంగోలులో జరగనున్న సిపిఐ విస్తృత జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఒంగోలులోని సిపిఐ కార్యాలయంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు గుద్దుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లాకార్యదర్శి ఎంఎల్.నారాయణ పాల్గొంటారాని ఆయన తెలిపారు. ఈ మధ్య కాలంలో జరిగిన సిపిఐ జాతీయ మహాసభలలో తీసుకున్న నిర్ణయాలను, ఈ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలను సమగ్రంగా చర్చించటం జరుగుతుందని ఆయన తెలిపారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సమస్యపై అలాగే రైతులకు స్మార్ట్ మీటర్ బిగించడాన్ని నిరసిస్తూ ప్రధాన సమస్యలను చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని యన తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవ పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-మార్టూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మార్టూరు శాఖా గ్రంథాలయం నందు మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం నందు మార్టూరు గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తన్నీరు శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, విశ్రాంత గ్రంథపాలకులు పిజె రామారావు, ఏ రమేష్‌బాబు, గ్రంథాలయ నిర్వాహకులు కె.ఉమామహేశ్వరరావు పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యతను గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పొందాలన్నారు.

ప్రకటన

Jadhav Sachin S/o. Shyam Rao అను విద్యార్థి యొక్క 10th Class మార్కులిస్టు నిన్న అనగా 14-11-2022న Podili bus stand నందు పోయినది. Hall Ticket No: 1535106835 పైన తెలిపిన విద్యార్థి యొక్క 10th Class మార్కులిస్టు ఎవరికైనా దొరికినచో Cell No : 9505786407, Shams-Ul- Uloom College Podili వారికి తెలియజేయగలరు.

దోర్నాలకు 'స్పెయిన్ బృందం'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్పెయిన్ బృందానికి దోర్నాల ఆర్డిటి సంస్థ ఘనంగా స్వాగతం పలికింది. బుద్ధి మాంద్యం గల విద్యార్థుల కోసం, ఆర్డిటి ఏర్పాటు చేసిన పాఠశాల ప్రారంభోత్సవానికి, బుద్ధి మాంద్యం గల విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్పెయిన్ బృందానికి పూలమాలలు వేసి తెలుగు సంప్రదాయంగా హారతి పట్టి బొట్టు పెట్టి స్వాగతించారు. మంగళవారం దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామ పరిధిలో ఆర్డిటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ స్పెయిన్ మ్యాంగో ఫౌండేషన్, సైమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ దాతల సహకారంతో, బుద్ధి మాద్యం పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్‌డిటి వారి ఆధ్వర్యంలో ఓపెనింగ్ చేయడం జరిగింది. స్పెయిన్ విజిటర్స్‌ను, భారతీయ సంస్కృతి విధానంలో వారికి పిల్లల తల్లితండ్రులు స్వాగతం పలికారు. ముందుగా దశరథ రామయ్య మాట్లాడుతూ ఇక్కడ బుద్ధి మాద్యం పిల్లల ఆర్డిటి సంస్థ సర్వే చేసి ఇక్కడ బుద్ధి మాద్యం పిల్లలు ఎక్కువ ఉండడం వలన ఇక్కడ బుద్ధి మాంధ్యం పునర్వాస కేంద్రం కచ్చితంగా అవసరం ఉంటుందని, ఆర్‌డిటి సంస్థ యాజమాన్యంకి చెప్పి ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దశరథ రామయ్య మాట్లాడుతూ మ్యాంగో ఫౌండేషన్ వారు సైమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు వెంటనే స్పందించి ఇక్కడ బుద్ధి మాధ్యం పునర్వాస కేంద్రం కట్టడానికి ముందుకు వచ్చారు. ఇక్కడ త్వరగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సంస్థల వారికి మరియు ఆర్‌డిటి సంస్థకి ఇక్కడి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మాట్లాడుతూ ఇక్కడ ఇలాంటి బుద్ధి మాంధ్యం పిల్లలకు పునర్వాస కేంద్రం ఉండడం వలన మాకు ఎంతో ఉపయోగ పడుతుంది. మేమంతా రోజు కూలి పనులు చేసుకుంటూ బతికే వాళ్ళము, ప్రతిరోజువారిని పట్టించు కోవడానికి ఒకరు తల్లి, లేదా తండ్రి, ఇంటి దగ్గర ఉండి బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలను చూసుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఇక్కడ మా పిల్లల్ని వదిలిపెట్టడం వల్ల మాకు ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుంది. ఇద్దరు భార్యాభర్తలు కూలి పనులకు వెళ్లొచ్చు, ఆర్డిటి సంస్థ వారికి మేం ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డిటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ గారికి చుట్టుపక్కలా ప్రాంతాల వారు రుణపడి ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిఐడి సెక్టర్ దశరథ రామయ్య, రఫిక్, డిఐడి సెంటర్ మేనేజర్ షణ్ముఖరావు, అసిస్టెంట్ డైరెక్టర్ యుగంధర్ మిగతా హ్యాబిటెడ్ సెక్టర్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మెయింటెనెన్స్ డైరెక్టర్ షేక్ దాదా, టెక్నికల్ డైరెక్టర్ భావనారాయణ, హెల్త్ మేనేజర్, డాక్టర్ సైఫుల ఖాన్, మరియు డాక్టర్ వెంకట ప్రతాప్, శ్రీశైలం రీజినల్ డైరెక్టర్ పుష్పాలత, ఏరియా టీమ్ లీడర్ నరసింగరావు, శ్రీశైలం రీజినల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రీసెర్చ్ అసోసియేట్ రెడ్డప్ప, మరియు గోపాల్ ఆర్డిటి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు పాటుపడాలి

రైతు సంఘం నాయకుడు పాపిరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : రైతుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడాలని తర్లుపాడు మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి కోరారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో రైతుల ఆధ్వర్యంలో రైతు సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ఎరువులను సబ్సిడీపై అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించే యువజన మానుకోవాలని ప్రకృతి బీభత్సం సంభవించినప్పుడు రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రం మండల వ్యవసాయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు గాలి నెమిలిరెడ్డి, బొంత బ్రహ్మారెడ్డి చెరుకుల భాస్కర్‌రెడ్డి కే కాశిరెడ్డి, ఏ వెంకటరెడ్డి పెరికే కోటయ్య దూదేకుల మీరయ్య గాయం వెంకటేశ్వర్లు బి.వీరయ్య పలువు రైతులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వే ప్రారంభించిన వైద్యాధికారి బాలయ్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో మంగళ వారం లెప్రసీ సర్వేను వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ప్రారంభించారు. వైద్యాధికారి బాలయ్య మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ లెప్రసీ సర్వే మంగళవారం నుంచి డిసెంబర్ నెల 5వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కుష్టి వ్యాధి మైక్రో బాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని ఈ వ్యాధి సోకిన వారు తుమ్మడం వలన దగ్గడం వలన ఇతరులకు వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి లక్షణాలు శరీరంపై స్పర్శ లేని మచ్చలు శరీరంపై రాగి రంగు మచ్చలు, పొడలు ఉండుట కాళ్లు చేతులు కండరాల్లో బలహీనత చేతులు పాదములు నరాలలో తిమ్మిర్లు అనిపించడం ఉంటాయని ఒకవేళ అటువంటిక్షణాలు ఉన్నట్లయితే వెంటనే దాక్టర్ను సంప్రదించి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని వైద్యాధికారి కోరారు. అందరు సహకరించాలని పేర్కొన్నారు. హెచ్‌ఈఓ జలీల్, హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి, ఏఎన్‌ఎం పి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

విశాలాంధ్ర-దొనకొండ: గ్రామాల్లోని కుష్టు (లెప్రసీ) వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ప్రభుత్వ వైద్యురాలు యం.సునీత తెలిపారు. స్థానిక విలేజ్ క్లినిక్‌లో ఆమె సిబ్బందితో మంగళవారం సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా 20 రోజుల పాటు సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి అనుమానిత మచ్చలు, లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. అనుమానితులు ఉన్నట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచి నయమయ్యేందుకు ఉచితంగా మందులు అందిస్తామని వారికి అవగాహన కల్పించాలన్నారు. 5 మంది సూపర్‌వైజర్లు, 16 మంది ఏఎన్‌ఎంలు, 46 మంది ఆశా కార్యకర్తలు విస్తృత తనిఖీలు చేపట్టాలని సునీత తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ కె.చంద్రశేఖరబాబు పాల్గొన్నారు.

నూకతోటి శరత్‌కు సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ మూన్ లైట్ మ్యూజిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగర్స్ మీట్ సందర్భంగా ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబును ఘనంగా సత్కరించారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గాయని గాయకులు హాజరయ్యారు. పాత కొత్త చిత్రాలకు సంబంధించి అనేక మధుర గీతాలను ఆలపించారు. సంగీతం ఆబాల గోపాలన్ని అలరింస్తోందని, అలాంటి సంగీతాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. త్వరలో ఇలాంటి గాయకుల సమూహ సమ్మేళనాలు హైదరాబాద్, వైజాగ్‌లో నిర్వహిస్తున్నట్లు జ్యోతిర్మయి తెలిపారు.

తాతపూడి రత్నానికి దారపనేని నివాళి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీలోని ఎస్సి కాలనీకి చెందిన తాతపూడి రత్నం మృతి చెందారు. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. హుటాహుటిన కాలనీకి విచ్చేసి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నూతంగి నరసింహారావు, దారపునేని నరసింహానాయుడు, కోట్ల నారాయణ, గడిపూటి మల్లికార్జున, ఎస్సీ కాలనీ సీనియర్ నాయకులు తాళ్లూరి రామయ్య, తాళ్లూరి కన్నయ్య, ప్రభుదాసు, దేవదానము తదితరులు ఉన్నారు.

ఎంపీడీవోగా జి.రాజకుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలానికి నూతన ఎంపీడీవోగా జి రాజ్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్న జై రామ్ నాయక్ నూతన ఎంపీడీవో ఒక బాధ్యతలు అప్పజెప్పారు. ఈ నేపథ్యంలో ఈఓఆర్‌డిగా జైరాంనాయక్ పెద్దారవీడు మండలానికి విధులు నిర్వహిస్తున్నాడు. నూతనంగా వచ్చినటువంటి ఎంపీడీఓ రాజకుమార్ మాట్లాడుతూ జిల్లా పంచాయతీరాజ్ జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు పెద్దారవీడుకు నన్ను ఎంపీడీవోగా నియమించడం జరిగింది అన్నారు. నేను గ్రూప్-1 ద్వారా పోస్టింగ్ ఇచ్చారని తెలిపారు. గ్రామాల్లో సచివాలయంలో సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకెళ్ళి వస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన సూచించారు. అనంతరం ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య నూతన ఎంపీడీవో రాజకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సూపర్‌స్టార్ కృష్ణ మృతి బాధాకరం

- కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు
- ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న నేతలు



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రముఖ సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సినీ ప్రపంచమే కాకుండా ఆయన అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సూపర్‌స్టార్ కృష్ణ అభిమానులు జిల్లా నుంచి పెద్ద ఎత్తున కడసారి చూసేందుకు హైదరాబాదు పయనమయ్యారు. నేడు హైదరాబాదులోని జుబ్లీహిల్స్‌లో మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి.

హీరో కృష్ణ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది
- మంత్రి సురేష్

జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్ కృష్ణ మృతి పట్ల ఒక ప్రకటనలో సంతాపం, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సినీ రంగంలో కొత్తకొత్త ప్రయోగాలు చేసి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న స్టార్ కృష్ణ అని పేర్కొన్నారు.

కృష్ణ మృతి చిత్రపరిశ్రమకు తీరని లోటు
- ఎంపీ మాగుంట

సూపర్ స్టార్ కృష్ణ మృతి తెలుగు ఇండస్ట్రీకి తీరని లోటని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఒక త్రీపకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అంతేకాకుండా ఆయన మరణం తీరనిలోటని అన్నారు. కృష్ణ మృతితో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. మాగుంట కుటుంబం గతంలో డిస్ట్రిబ్యూటర్ చేసే విషయం తెలిసిందే. దీంతో మాగుంటకు సినిమా ఇడస్ట్రీలో మంచి పరిచయాలు ఉన్న విషయం విధితమే. సినిమా ఇండస్ట్రీయల్‌లో కృష్ణ కుటుంబంతో పాటు మాగుంట కుటుంబం కూడా సన్నిహితంగా ఉండేదని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో సానుభూతి తెలిపారు.

మంచి నటుడిని కోల్పోయాం
- మాజీ మంత్రి శిద్ధా

సినీ రంగాన్ని శాసించిన మంచి నటుడు మరియు రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులకు ఆదర్శంగా నిలిచిన సూపర్ స్టార్ కృష్ణ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కల్గించిందని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో కాకుండా యావత్తు భారతదేశంలో ఆయన చిరస్మరణీయుడిగా నిలిచి పోతారని అన్నారు. ఆయన మరణం విషాదకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గొప్పనటుడ్ని కోల్పోయాం
- మాజీ మంత్రి బాలినేని

సినీ హీరో సూపర్‌స్టార్ కృష్ణ మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి అని ఒంగోలు శాసన సభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మరణం తెలుగు పరి శ్రమకు తీరని లోటని అన్నారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే గొప్ప నటుడు కృష్ణ అని తెలిపారు. ఈ సందర్భంగా తన కుమారుడు మహేష్‌బాబుకు వారి కుమార్తెలకు, కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో సానుభూతి తెలిపారు.

రూ.10వేల చెక్కు పంపారు..

విశాలాంధ్ర-చీమకుర్తి : సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ అనారోగ్యంతో మృతిచెందిడం ఎంతో భాధాకారం అని చీమకుర్తి మండల కృష్ణ ఫాన్స్ అధ్యక్షులు రామనాథం శ్రీనివాసరావు (వైయస్) తన ఆవేదన వెలిబుచ్చారు. 1992 సంవత్సరంలో నా వివాహం సందర్భంగా పదివేల రూపాయలు చెక్కును బహుమానంగా పంపించారని సినిమా, రాజకీయ రంగాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన మంచి మనిషి అని ఆనాటి గుర్తులు నెమరు వేసుకున్నారు. సినీ ప్రస్థానంలో తనకంటూ చెరగని ముద్రవేసుకున్న సూపర్ స్టార్ కృష్ణ మన మధ్య లేడనే నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నాను అని ఆవేదన వ్యక్తం చేశారు.

సూపర్‌స్టార్ కృష్ణకు అభిమానుల నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : పీవీయర్ స్కూల్ గ్రౌండ్ క్రీడాకారుల ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణకి నివాళ్ళు అర్పించటం జరిగింది, ఈ కార్యక్రమం పీవీయర్ గ్రౌండ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రావూరి బుజ్జి మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణని తెలుగు సినిమా ఇండస్ట్రీ కోల్పోవడం చాలా బాధాకరమని ఈ రోజుతో తెలుగు సినిమా పరిశ్రమ ఒక తరాన్ని కోల్పోయిందని ఎన్టీఆర్ ఏఎన్నార్ శోభన్ బాబు కృష్ణంరాజు కృష్ణతో ముగిసింది అని అన్నారు. కృష్ణ కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అదే మహేష్ బాబుకి కూడా ధైర్యం ఇవ్వాలని అతి తక్కువ కాలంలో అన్నని అమ్మని నాన్నని కోల్పోయి ఉన్న మహేష్ బాబుకి అండగా తెలుగు సినిమా పరిశ్రమ నిలవాలని కోరుకుంటున్నాం. తన తండ్రి బాటలోనే ప్రజా సేవకు అంకితమైన మహేష్ బాబు ఎంతోమంది చిన్నారులు గుండాపరేషన్ చేపిస్తూ ఒక సామాజిక స్పృహ కలిగిన అలాంటి ఒక కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ పసుపులేటి సాయి, శ్రీను, సుబ్బారావు, నరేంద్ర, రామ, శేఖర్. బ్రహ్మం పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పర్చూరు : సూపర్‌స్టార్ కృష్ణ అకాల మరణ ంతో అభిమానులు మంగళవారం స్థానిక బొమ్మల సెంటర్‌లో కృష్ణ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణ అభిమాన సంఘం నాయకులు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ కృష్ణ చిత్రపరిశ్రమకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు ఆకుల శ్రీని వాసరావు, తాటి

సుబ్బయ్య, గేరా నాగేశ్వరరావు, రామస్వామి, షేక్ బాజి, కొమ్మాల పాటి శివయ్య, కిషోర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీరాల : సాక్షి సినిమాతో తన సినిమా ప్రస్థానం ప్రారంభించి, తొలి సినిమాతోనే మంచి నటుడుగా పేరు తెచ్చుకొని తెలుగు సినిమా రంగంలో సూపర్ స్టార్ అనిపించుకొని, మంచి మనసుతో మంచి క్రమశిక్షణ తో నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ అనిపించుకొన్నారని, అటు సినీరంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న సూపర్ స్టార్ కృష్ణ అకాల మరణం తెలుగు సినిమా రంగానికి, ఇటు తెలుగు ప్రజలకు తీరని లోటని కృష్ణగా పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కృష్ణ అభిమానులు అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ చనిపోయిన సందర్భంగా మంగళవారం ఇపురుపాలెంలో కృష్ణ అభిమానులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి శంకర్రావు, గాత్రం సురేష్, కాకుమాను రవి కుమార్, గోలి నాగమోహన్, కొత్రపు బాబు, కొత్రపు సాంబయ్య, గాత్రం శ్రీనివాసరావు, కాముని ఉమామహేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మార్టూరు : సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణ హఠాన్మరణంతో మంగళవారం మార్టూరులోని పెద్ద ఖానా వద్ద ఫ్యాన్స్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణ మృతి కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ కలేశావలి, కారచోల సులేమాన్ ఖాదర్ భాషా, గద్దం మస్తాన్వలి, కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన

విశాలాంధ్ర-ఒంగోలు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విశాలాంధ్ర బుక్ హౌస్ వారు నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తుందని విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఎస్ శివ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు జరిగే పుస్తక ప్రదర్శన లో వందలాది పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు ప్రధానంగా బాల సాహిత్యం, జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు, అనుభవాల పుస్తకాలతో పాటు కవితలు, పద్యాలు, గేయాలు, కథలు, నవలలు, నాటకాలు, నాటికలు, బుర్రకథలు, విజ్ఞాన శాస్త్రం, ఆరోగ్యం, వైద్యం, మ్యాథ్స్, ఫిజిక్స్, పాపులర్ సైన్స్, మనోవికాసం, సెల్ఫ్ ఇంప్రూవ్మెంట్, మనస్తత్వ శాస్త్రం, భాష, సాహిత్యం, విమర్శ, సిద్ధాంత గ్రంథాలు, చరిత్ర, తత్వశాస్త్రం, ఆటలు, జర్నలిజం, నిఘంటువులు, వ్యాకరణం, స్పీకింగ్ కోర్సులు, కార్టూన్లు, జోకులు, సామెతలు, జీకే, పొడుపు కథలు, విజ్ఞాన సర్వస్వాలు, సూక్తులు, సినిమాలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక శాస్త్రాలు, మార్క్సిజం, లెనినిజం, తాపీ ధర్మారావు రచనలు, గుర్రం జాషువా రచనలు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్యం, డాక్టర్ ఆరుద్ర రచనలు, జిడ్డు కృష్ణమూర్తి రచనలు, శరత్ చంద్ర చటర్జీ రచనలు, డాక్టర్ బాపు, ముళ్ళపూడి వెంకటరమణ రచనలు, డాక్టర్ దాశరధి రంగాచార్య రచనలు, ప్రొఫెసర్ కేతు విశ్వనాథరెడ్డి రచనలు, డాక్టర్ సి.నారాయణరెడ్డి రచనలు, గొల్లపూడి మారుతీరావు సమగ్ర సాహిత్యం, డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి రచనలు, సిద్ధాని నాగభూషణం రచనలు, డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ రచనలు, కె ప్రతాపరెడ్డి రచనలు, గద్దం కోటేశ్వరరావు రచనలు, బౌద్ధ సాహిత్యం, ప్రకృతి శాస్త్రాలు, ఆత్మ కథలు, జీవిత చరిత్రలు, సామాజిక ఆర్థిక శాస్త్రాలు, పురాణ సాహిత్యం, భారతీయ కథా సాహిత్యం, అంతర్జాతీయ కథా సాహిత్యం, అరసం కథా స్రవంతి రచనలు, డాక్టర్ సిఎల్ వెంకటరావు రచనలు, కంఠం నేని కృష్ణమూర్తి రచనలు పుస్తక ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద గల విశాలాంధ్ర బుక్ హౌస్ నందు ఈ పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా పుస్తకాలపై 10శాతంత ప్రత్యేక రాయితీ ఇవ్వటం జరుగుతుందని విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఎస్ శివ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

వైసీపీ పేదల ప్రభుత్వం

వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఇది పేదల ప్రభుత్వం అని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన ఉద్దేశ్యమని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. పాత శింగ రాయకొండ గ్రామపంచాయతీలోని ఎస్సీకాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వరికూటి అశోక్‌బాబు మంగళవారం ఆరంభించారు. కార్యక్రమానికి వచ్చిన అశోక్‌బాబును స్థానిక నేతలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. బాణా సంచా కాల్చి పూలతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన వరికూటి అనంతరం ఎస్‌సి కాలనీ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇల్లుఇల్లు తిరుగుతూ సంక్షేమ పథకాలు ఎవరికి అందాయి ఎవరికి అందలేదు అన్న వివరాలు సేకరించారు. అందలేదు అన్నవారికి ఎందుకు అందలేదో వివరాలను అధికారులనుండి అడిగి తెలుసుకున్నారు. అధికారులతో చర్చించిన ఆయన వెంటనే మురుగుకాల్వల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందని వారిని వెంటనే దరఖాస్తు చేసు కోవాలని అర్హులని గుర్తించి వెంటనే మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. వైసిపి నాయకులు వైద్య విభాగం అధ్యక్షులు అశోక్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ రాజ్యలక్ష్మి, వైస్‌ఎంపిపి రవి కుమార్‌రెడ్డి, ఎంపిపి శోభారాణి, ఎఎంసి వైస్‌చైర్మన్ హరిబాబు, రావూరి ప్రభావతి, గాలి బుజ్జి, గాలి బాలాజీ, తాంద్రా రామ్మూర్తి, సాయికోటి పాల్గొన్నారు.

గిరిజన హక్కులు, ప్రయోజనాలకు భంగం కలిగించొద్దు

- ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్

ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

సమావేశంలో అటవీ సంరక్షణా నియమాలు 2022 ప్రతులను చూపుతున్న రైతు సంఘాల నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : గిరిజనుల హక్కులను, ప్రయోజనాలకు భంగం కలిగించే అటవీ సంరక్షణా నియమాలు 2022ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో దేశ వ్యాపిత ఉద్యమాన్ని చేపడతామని ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ చుండూరి రంగరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ అటవీ సంరక్షణ చట్టాన్ని 1980లో చేసిన తర్వాత,1988లో జాతీయ అటవీ విధానం రూపొందించిన తర్వాత, ఆక్రమణదారులును ఖాళీ చేయించమని 2001లో సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పుడు,టాటా,పోస్కో, రిలయన్స్, వేదాంత కంపెనీలకు భూములు ఇచ్చినప్పుడు, 2017లో సంతాల్ పరిగణా, ఛోటా నాగపూర్ కౌలు దారీ చట్టం సవరించినప్పుడు ఆదివాసీలను ఖాళీ చేయించాలని భారీ పథకాలు తయారు చేశారన్నారు. అయితే ఈ పథకాలకు ఆదివాసీలు వీరోచితంగా పోరాడి తిప్పికొట్టారన్నారు. ఆడవులను, పచ్చదనాన్ని కాపాడుకోవాలని, మన వాతావరణాన్ని కాపాడుకొని,వరదలు, కరువులు, తుఫాన్లు నిరోధించుకుంటూవృక్ష జాలం, జంతుజాలం, జీవ వైవిధ్యం కాపాడుకొని, ఆడవులుపై ఆధారపడి 40 కోట్ల మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. భూమి, ఆడవులు, నీరు, భూగర్భవనరులు మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు. అందుకుగాను ఆదివాసులు, ఆదివాసేతరుల జీవితాలను బలిపెట్టేందుకు సిద్ధమయ్యిందన్నారు.అందుకోసం అటవీ సంరక్షణా నియమాలు 2022ను తయారు చేసి వాటిని పార్లమెంట్‌లో ఆమోదం కోసం ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 26న చేపట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరైతు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అటవీ సంరక్షణా నియమాలు 2022 ప్రతులను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రనధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎపి రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలితకుమారి, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా గిరిజన సంఘం నాయకులు పేరం సత్యం, ఎపి కార్మిక సంఘం నాయకులు మారెళ్ల శేషసాయి, రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయండి

కలెక్టరు ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల (ఎస్.డబ్ల్యు.పి.సి.) నిర్వహణ సరిగా లేని పంచాయతీల కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టరు ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలు తీరుపై ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఎస్.డబ్ల్యు.పి.సి. షెడ్ల నిర్వహణ ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం కూడా వచ్చేలా ప్రభుత్వం వీటిని ప్రవేశ పెట్టిందని అన్నారు. వీటి నిర్వహణ సక్రమంగా ఉండేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించారు. క్లాప్ మిత్రలకు వేతనాలను 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా వారంలోగా చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. తహశీల్దారు కార్యాలయాలలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ తప్పని సరిగా హాజరు కావాలని కలెక్టరు ఆదేశించారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. జలజీవన్ మిషన్ పనులపై మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యవేక్షించాలని ఆయన చెప్పారు. నీటి కుళాయి మంజూరు చేసిన చోట ఎల్.పి.సి. (తలసరి నీటి సరఫరా) నిబంధనల మేరకు పంపిణీ జరుగుతుందో లేదో పరిశీలిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. నాడు - నేడు పనులను వేగవంతం చేయాలని, ఆదే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టరు స్పష్టం చేశారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని కూడా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి. పేరయ్య, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మా రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి ఉషారాణి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, తదితర అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీల నిధులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల పట్ల పాము వలె వ్యవహరిస్తుందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి విమర్శించారు. మంగళ వారం ఆయన తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పాము తన ఆకలి కోసం తన పిల్లల్ని మింగినట్లుగా,ప్రభుత్వం తన ఆర్థిక అవసరాల కోసం పంచాయితీల నిధుల్ని మింగేస్తున్నదని అన్నారు. 14,15 ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నేరుగా ఇస్తే రాష్ట్ర పెత్తనం చేస్తుందని అన్నారు. అధికారులు పంచాయితీరాజ్ చట్టంనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, తగు మూల్యం చెల్లించుకుంటారనీ, తీరు మార్చుకోవాలన్నారు.విద్యుత్ బిల్లులు బకాయిలు, పంచాయితీల నుండి జమ చేసుకున్న వివరాల పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.క్లాప్ మిత్రుల జీతాలను ప్రభుత్వం భరించాలని అన్నారు. ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా జిల్లా, మండల అధికారులు కార్యదర్శులను బెదిరించడం తగదని అన్నారు. తక్షణమే జిల్లా పంచాయితీ అధికారి వ్రాత పూర్వక ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం తీరు మార్చుకో కపోతె పతనం తప్పదని హెచ్చరించారు.నిధుల పరిరక్షణకు న్యాయ స్థానంలో పిటీషన్ కు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రాఘవ, నారాయణరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.4లక్షల మేర అవినీతి

మండల ప్రజా వేదికలో ఎస్ఆర్‌పీ వెల్లడి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో 4, లక్షల 11 వేల 297 రూపాయలు అవినీతి జరిగినట్లు ఎస్ఆర్‌పి ఎస్ మాధవరావు తెలిపారు. 2021- 2022 సంవత్సరానికి గాను నిర్వహించిన సామాజిక తనిఖీలలో ఉపాధి హామీ పథకంలో 1, లక్ష 43 వేల ఒక రూపాయి. పంచాయతీరాజ్ పనుల్లో 2లక్షల 68ఎనిమిది వేల రూపాయల మేర అవినీతి జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్పీలు సోషల్ ఆడిట్ బృందం గుర్తించిన అక్రమాలను వెల్లడించారు. అక్రమార్కులపై కఠిన చర్యలు ఉంటాయని ద్వామా పిడి సీనా రెడ్డి అన్నారు. పంచాయతీల వారీగా అక్రమాలు లెక్క తేల్చి అందుకు బాధ్యులైన వారి నుండి రికవరీ వసూలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. శంకరాపురం ఉపాధి పనుల్లో26196 రూ. పంచాయతీరాజ్ పనుల్లో పనిచేయకుండా సిమెంట్ కొనుగోలు చేసినట్లు75448 రూ. జమ్మలమడక 10000 వేలు. పులిపాడు ఉపాధి పనుల్లో8520 రూ పంచాయతీరాజ్ పనుల్లో పనులు చేయకుండానే 84600 రూ. మారెళ్ళ 31480 రూ. పెద ఉల్లగల్లు ఉపాధి పనుల్లో 5516 రూ పంచాయతీరాజ్ పనుల్లో సిమెంటు కొనుగోలు చేసినట్లు 1లక్షా 8వేల 248 రూ.ముండ్లమూరు 9040 రూ.ఈదర 8191 రూ. పూరిమెట్ల 1239 రూ. పసుపుగల్లు 3516 రూ. కె ల్లంపల్లి3881 రూ. పోలవరం2196 రూ. వేముల 2713 రూ. నాయుడుపాలెం 12751 రూ. భీమవరం 4683 రూ. సింగనపాలెం 5446 రూ. నూజిలపల్లి 3679 రూపాయలు. ఉపాధి పనుల్లో 1 లక్ష 43 వేల ఒక రూపాయి అవినీతి జరిగిందని. పంచాయతీరాజ్ పనుల్లో 2లక్షల 68 వేల 296 రూపాయలు అవినీతి జరిగిందని మొత్తం 4లక్షల 11 వేల 297 రూపాయలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజస్ రత్నంరాజు, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకటస్వామి, అంబుడ్స్ మెన్ మీరావలి, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎన్ మాధవరావు, ఏపీడి పద్మశ్రీ, ఎంపీడీవో కే కుసుమ కుమారి, ఏపీవోలు కే కొండయ్య, టి వెంకటరావు, ఈసీ బి వెంకట ఈశ్వరిదేవి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులపై ప్రభుత్వ వైఖరి దారుణం

పీడీఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉందని తూర్పు రాయలసీమ పీడీఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించి ఉపాధ్యాయులతో కలిసి వారికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాదయాత్రలో జగన్ సీపీఎస్‌ను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే రద్దు చేస్తానని ఉద్యోగులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడున్నరేళ్లు దాటిని ఇప్పటికీ అతీగతీ లేదని అన్నారు. సీపీఎస్ రద్దు కోసం నిరసనలు చేసినా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉద్యోగులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఉద్యోగులకు ఏడు డీఏ బకాయిలు ఉన్నాయని ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని బకాయిలు ఉన్న చరిత్ర లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 2 లక్షల 45 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పీఎఫ్ నగదు ఏపీజీఎల్ఐ రుణాలు వంటివి సంవత్సరాలు గడుస్తున్నా రావడం లేదని ఎద్దేవా చేశారు. ఉద్యోగులు దాచుకున్న నగదును ప్రభుత్వం ఇతరత్రా వాటికి వాడుకుంటుందని తెలిపారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ డీఏ ఇతర బకాయిలన్నింటిని త్వరితగతిన ఇవ్వాలని కోరారు. 2018 నుంచి డీఎస్సీ లేదని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క డిఎస్సీ ప్రకటన లేదని అన్నారు. వేల సంఖ్యలో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీంతో పాఠశాల విద్యాభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు. పాఠశాలల విలీనంతో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు అయినట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖలో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలపై అవగాహన కలిగి పోరాడే పీడీఎఫ్ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా నాయకులు వి మాలకొండారెడ్డి, యూటీఎఫ్ నాయకులు షేక్ రజియా, జె వెంకటరావు, ఐ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయొద్దు

- గిద్దలూరు సీఐ ఫిరోజ్

విశాలాంధ్ర-గిద్దలూరు : అపరిచిత వ్యక్తుల వద్ద నుండి సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసి ప్రజలు చిక్కుల్లో పడవద్దని గిద్దలూరు సీఐ ఫిరోజ్ హెచ్చరించారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకుంటున్నా వారి ఫిర్యాదుల మేరకు దర్యాప్తు చేయగా వారి మొబైల్ ఫోన్లు తిరిగి లభిస్తున్నాయని మొబైల్ ఫోన్లు తిరిగిస్తున్న వారు తాము సెకండ్ హ్యాండ్‌లో మొబైల్లో ఫోన్ కొనుగోలు చేశామని తెలుపుతున్నట్లు చెప్పారు. సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనుగోలు చేయవద్దన్నారు. ఎందుకంటే దొంగిలించిన మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

నేడు బీసీ సంఘాల వనభోజనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భైరవకోనలో జరగనున్న బీసీ సంఘాల వనభోజనాలను నియోజక వర్గంలో బీసీ సంఘ నాయకులు జయప్రదం చేయాలని వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బుజ్జి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు బీసీ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. బుజ్జి మాట్లాడుతూ ఈ వనభోజన కార్యక్రమాలకు కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కావున నియోజకవర్గంలోని బీసీ సంఘ నాయకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుజ్జి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైసీపీ యూత్ నాయకులు ఎం అటేలయ్య, బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో సాంకేతిక మెలకువలు పాటించాలి

రైతులకు సీనియర్ శాస్త్రవేత్త కే రమేష్ సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : వ్యవసాయంలో రైతులు మూస పద్ధతిని విడనాడి సాంకేతిక మెళకువలు పాటించినట్లయితే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని సీనియర్ శాస్త్రవేత్త కే రమేష్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో మంగళవారం పొలం బడి కార్యక్రమం సందర్భంగా వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తాళ్లూరు మండలంలో 5,000 ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరి పంట సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించినట్లయితే దిగుబడి పెరుగుతుందని ఆయన సూచించారు. ఆకు చుట్టు పురుగు వ్యాపించినట్లయితే ఫేమ్ 30 మిల్లీలీటర్ల మందును ఒక ఎకరా విస్తీర్ణానికి పిచికారి చేయాలన్నారు. ఆలస్యంగా నాట్లు వేసిన కారణంగా వ్యాపించే ఉల్లికోడు సమస్య నివారణకు 3 గ్రాములు గుళికలను 10 కేజీలు వంతున ఎకరాకు చల్లాలని తెలిపారు. అదేవిధంగా సుడి దోమ నివారణకు చెస్ అనే మందును ఎకరాకు 150 గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు. రైతులకు వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు, ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

ఎస్‌బీసీ సర్వేపై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని సచివాలయం 1, సచివాలయం 2 కార్యాలయాలలో మంగళవారం ఎస్‌బిసి సర్వే పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సచివాలయం 1 కార్యదర్శి ఈఓఆర్‌డి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధానంలో ఎస్‌బిసి సర్వేను ప్రతి ఒక్కరు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. దీనిపై పలు సమస్యలపై ఆయన వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం 2 కార్యదర్శి చిరంజీవి, ఎంఎల్ హెచ్పి, ఎంఎల్ఓ, ఐసిడిఎస్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వెల్ఫేర్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ సంస్థ హైదరాబాద్ వారి ఆర్థిక సౌజన్యంతో ఈ నెల 14న బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బిగ్ హెల్ప్ ప్రాజెక్టు డైరెక్టర్రామారావు, కో డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, టి భాస్కర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి మాధవి తదితర ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతి నెల పేద విద్యార్థిని, విద్యార్థులకు విద్య పట్ల అనేక విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రస్తుతం నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే జవహర్లాల్ నెహ్రూకు బాల బాలికలంటే మక్కువ ఎక్కువ అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే దృఢమైన సంకల్పం ఆయనలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిమాదేవి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చెంచయ్య నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థుల అవగాహనాభివృద్ధికి క్షేత్ర పర్యటనలు ఎంతగానో ఉపకరిస్తాయని బాపట్ల జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి అన్నారు. మంగళవారం వివిధ పాఠశాలలో చదువుతున్న నలభై మంది విద్యార్థులను కేస్ స్టడీలో భాగంగా క్షేత్ర పర్యటన నిమిత్తం లక్ష్మీపురంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి వారి మొక్కల పెంపక కేంద్రం సందర్శన నిమిత్తం విద్యార్థులను తీసుకొని వచ్చారు. చెన్నైకి చెందిన ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కల్లో జీవ వైవిధ్యం గురించి, వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కల పెంపకం గురించి వివరించారు. కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు వారి నుండి సమాచారాన్ని సేకరించారు. విత్తనాలు ఎక్కడ నుండి తెస్తారు? మొక్కలు పెంచే విధానం ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్వయంగా చూసి, మరికొన్ని అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం విధానాన్ని, వివిధ దశలను అడిగి తెలుసుకొని సమాచారాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో కలసి ఉపాధ్యాయులు వన భోజనాలు చేశారు. చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చెన్నైకి చెందిన ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ వినూత్న కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శవనం చంద్రారెడ్డి, సైన్స్ ఉపాధ్యా యులు నాగేంద్రరావు మద్దిన వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలో ఏదో ఒక చోట హత్య,అత్యాచారాలు

విశాలాంధ్ర-చీరాల : భారతదేశంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట హత్యా,అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని, ప్రపంచంలో భారతదేశంలో మహిళలకు పూర్తి భద్రత ఉందని పేరుందని, అందుకు విరుద్ధంగా దేశంలో చిన్నపిల్లలపైన వృద్ధులపైన అత్యా, హత్యాచారాలు జరుగుతున్నాయని, పిల్లలను స్కూల్స్, కళాశాలకు పంపాలంటే భయానక పరిస్థితులు నెలకొని ఉన్నాయని దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ జిలాని అన్నారు. చీరాల తహశిల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆధ్వర్యంలో దేశంలో మహిళలపై జరుగుతున్న హత్యా,అత్యాచారాలను ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

బంగారు పతకం సాధించిన సీఈసీ విద్యార్థి

విశాలాంధ్ర-చీరాల : ఎన్సిసి వాలీబాల్ క్రీడల్లో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐ లీలా ప్రసాద్ బంగారు పతకం దక్కించుకున్నాడు. నవంబర్ ఏడు నుంచి 14 వరకు కావలిలో ఎన్సిసి ఇంటర్ గ్రూప్ వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి బెటాలియన్ల తరఫున క్రీడాకారులు పాల్గొన్నారు. 23 ఆంధ్ర బెటాలియన్ తరపున చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రసాద్ పాల్గొన్నారు. ఈ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో ప్రసాద్కు బంగారు పతకం దక్కింది. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ ఎన్సిసిలో తమ విద్యార్థులు వరుసగా పథకాలు సాధించటం హర్షనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఎన్సీసీకి కేరాఫ్ అడ్రస్‌గా చీరాల ఇంజనీరింగ్ కాలేజీని నిలుపుతామని తెలిపారు. విద్యార్థులు ఎన్సిసిలో రాణించటానికి అన్ని విధాల తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు బషీర్, సూర్యనారాయణ ఎన్సిసి అధికారి హరీష్ పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడంతో భవిష్యత్తును నిర్మించుకోవచ్చు

విశాలాంధ్ర-చీరాల : మేధావులందరు తమ యొక్క జ్ఞానాన్ని పుస్తకరూపంలో పదిలపరిచారని ఆ పుస్తకాలు చదవడం వలన విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని,మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన తమ భవిష్యత్తును ఎంతో నష్టపరచుకున్న వారౌతారని డాక్టర్ పివి ప్రసాద్ అన్నారు. చీరాల శాఖాగ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందరేగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన డాక్టర్ పివి ప్రసాద్ రిబ్బన్ కటింగుతో పుస్తక ప్రదర్శనను ప్రారంభించి, మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తకపఠనము యొక్క గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో ముప్పై వేలకు పైనే పుస్తకాలు ఉన్నాయని, పద్దెనిమిది వందల నూతన పుస్తకాలు ఒంగోలు వారుఇచ్చారని, పట్టణంలోని ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని ఉపయోగచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, కృష్ణమూర్తి, సుబ్బరామయ్య, ప్రసాద్, మహానంది పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో 55వ జాతీయ గ్రంథాలయవారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గ్రంథ పాలకుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆమెమాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల ప్రతి ఒక్కరికి మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులు నిత్యం గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదవడం జీవితంలో మంచి అలవాటని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి, విశ్రాంత ఉపాధ్యాయుడు జీవి సుబ్బారావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

'రమేష్ సంఘమిత్ర'లో డయాబెటీస్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : వరల్డ్ డయాబెటీస్ డే ని పురస్కరించుకుని స్థానిక రమేష్ సంఘమిత్ర హాస్పిటల్‌లో షుగర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవన్‌రెడ్డి, డాక్టర్ దివ్య, డైటీషియన్ వసంతలు రోగులకు పలు విషయాలు వివరించారు. ఈ సందర్భంగా 100 మందికిపైగా డయాబెటీస్ రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించిన షుగర్ వ్యాధి పట్ల అవగాహన కలిగించారు. అనంతరం డాక్టర్ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ డయాబెటీస్ రోగులు జీవన విధానపు శైలిలో చేసుకోవాల్సిన మార్పులు, ఆహారపు అలవాట్లు, మందులు తీసుకునే విధానంపై అవగాహన కలిగించారు. ప్రారంభదశలో ఉన్న రోగులు రివర్స్ డయాబెటిస్ ప్రాసెస్, జీవన శైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి వివరించారు. డాక్టర్ దివ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లు ఎక్కువ మందిని మధుమేహానికి దగ్గర చేస్తుందన్నారు. శారీరక శ్రమతో కూడిన జీవనశైలి, మిత ఆహారం, ప్రతి రోజు వ్యాయామం ద్వారా మధుమేహాన్ని కొంతమేర దూరంగా ఉంచవచ్చన్నారు. డాక్టర్ వసంత మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆహారం, పరిమాణం వంటి వాటి గురించి సూక్ష్మంగా వివరించారు.

నేటి నుండి 'పేస్'లో ప్రకాశం రీజియన్ పాలిటెక్నిక్ ఫెస్ట్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 16,17 తేదీలలో ప్రకాశం రీజియన్ పాలిటెక్నిక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫెస్ట్‌కు దాదాపు 54 ప్రాజెక్టు ఎక్స్‌పోలు రాబోతున్నాయని, దాదాపు150 మందికి పైగా విద్యార్థులు పాల్గొనబోతున్నారని, వారికి కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు, సదుపాయాలు ఏర్పాటు చేయటం జరిగిందని ప్రిన్సిపల్ జి కోటిరెడ్డి తెలిపారు. ఈ ఫెస్ట్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బాల్య వివాహాలు నిరోధక చట్టంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : బాల్య వివాహ నిరోధక చట్టంపై గ్రామస్థాయి కమిటీలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన మండల ప్రత్యేక అధికారి బాబురావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 మొదలవగా భారతదేశంలో 1 నవంబర్ 2007 నుండి అమలులోకి వచ్చింది. ఈమధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం మహిళల వివాహ వయస్సును 18 నుంచి 21 ఏళ్లకు పెంచుతూ సవరణను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిని డిసెంబర్ 2021లో అమలులోకి తీసుకువచ్చారని వారు తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వలన పిల్లలు విద్యకు, కుటుంబం మరియు స్నేహితుల నుండి వేరుచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే లైంగిక దోపిడీ, గర్భం ప్రారంభంలో ఆరోగ్య ప్రమాదాలు, గృహ హింసకు గురయ్యే పిల్లలు, అధిక శిశు మరణాల రేటు, తక్కువ బరువున్న పిల్లలు అనేక సమస్యలు వస్తున్నాయని ఆయన తెలిపారు.గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు బాల్య వివాహాలు జరుచున్నాయని తెలిసిన వెంటనే వారికి అవగహన కల్పించి నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ కిరణ్, ఎంపిడిఓ మరియదాస్, ఎంఈఓ తులసి మల్లికార్జున, ఈఓపిఆర్డీ మురళి మోహన్, ఎపిపి కోట్ల సుబ్బారెడ్డి, త్రిపురాంతకం సర్పంచ్ పి వెంకట లక్ష్మీ, రంగబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఇంటర్‌నెట్ సేవలు

విశాలాంధ్ర-జెపంగులూరు : మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అజిత్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో రూ.10 వేల ఖర్చుతో ఇంటర్ నెట్, వై ఫైవ్ ఏర్పాటు చేశారు. ఈ సేవలు మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చినట్టు హెచ్‌ఎమ్ గుమ్మా శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలలో ఇంటర్ నెట్‌ను ఈఓ కిరణ్ కుమార్, అజిత్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వీర నారాయణ ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యకు ఇంటర్ నెట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులకు ఉపయోగపడే అన్నీ పాఠ్యాంశాల సమాచారం ఇంటర్ నెట్‌లో ఉందని, నెట్‌ను సరైన పద్ధతిలో ఉపయోగించుకుని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు పాఠశాల తరుపున హెచ్.ఎం.గుమ్మా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టు వ్యాధిపై జిల్లాలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఒంగోలు : కుష్టు వ్యాధి పై జిల్లాలో విస్తృత ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు ఈ వ్యాధిగ్రస్థుల గుర్తింపు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె చెప్పారు. ఇందుకు సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం డి.ఎం. హెచ్.ఓ. ఛాంబరులో జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ఈ వ్యాధి పై అవగాహన కల్పించడంతోపాటు, లక్షణాలను ఉన్న వారిని గుర్తించి తగిన చికిత్స పూర్తి ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారి బి సురేష్ మాట్లాడుతూ ఈ అవగాహన, వ్యాధి నివారణ కార్యక్రమంలో లక్ష్య సాధనకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మాధవీలత, డి.ఐ.ఓ. పద్మజ, డిఎస్‌ఎంఓ శ్రీవాణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిసెంబర్ 5 వరకు వ్యాధిగ్రస్తులపై సర్వే

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి జెవి సింధుజ ఆధ్వర్యంలో నేటి నుండి డిసెంబర్ 5 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొనేందుకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారిని డాక్టర్ జె వి సింధుజ ఒక ప్రకటనలో తెలిపారు. సిహెచ్ఓ తులసి ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ టి సుధాకర్‌రావు, ఏ నాగేశ్వరమ్మ, కొండమ్మ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.